# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

## అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

# తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

## 23-04-2026 నుండి 29-04-2026

**గత రెండు రోజుల వాతావరణం**

రాష్ట్రంలో గత రెండు రోజులుగా వాతావరణం పొడిగా కొనసాగింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 36 నుండి 38 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రతలు: 24 నుండి 26 డిగ్రీల సెల్సియస్ గాను నమోదయ్యాయి.

**వచ్చే ఐదు రోజుల వాతావరణ సూచన**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు 37 నుండి 39 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 26 నుండి 28 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**కూరగాయలు**

- వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలి. తద్వారా భూమి లో ఉండే శిలీంద్రపు సిద్ధ బీజాలు, భూమి లో ఉండే కీటకాల కోశస్థ దశలు నశిస్తాయి.
- ఉదయం లేదా సాయంత్రం సమయంలో అవసరానికి అనుగుణంగా నీరు పేట్టాలి.
- ఎకరాకు 20 పసుపు + 20 నీలం జిగురు అట్టలు ఏర్పాటు చేసి వైరస్ తెగుళ్లను వ్యాప్తి చేసే తెల్లదోమ, తామర పురుగులను నియంత్రించాలి.
- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులను మరియు వైరస్ తెగుళ్ల వాహకాలను నివారించడానికి ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ/లీ లేదా ఫిప్రోనిల్ @ 2 మి.లీ/లీ పిచికారీ చేయాలి
- కాయ తొలిచె పురుగులు మరియు పాము పొడ నియంత్రణకు ఫ్లుబెండియమైడ్ + థియాక్లోప్రిడ్ @ 0.5 మి.లీ/లీ లేదా స్పినోసాడ్ @ 0.3 మి.లీ/లీ పిచికారీ చేయాలి
- అధిక ఉష్ణోగ్రతలలో వేప నూనె లేదా సేంద్రీయ మందులు ఉపయోగించడం మంచిది.

- **మిర్చి** - పూర్తిగా పండిన పచ్చ లేదా ఎర్ర మిరపకాయలను 7–10 రోజుల వ్యవధిలో కోయాలి; తడి సమయంలో కోయకూడదు, ఉదయం లేదా సాయంత్రం కోయాలి మిరపకాయలను పలుచగా పరచి.7–10 రోజులు ఎండలో ఆరబెట్టాలి; తరచూ తిప్పాలి.పూర్తిగా ఆరిన తర్వాత 8–10% తేమ గోనే సంచుల్లో చల్లని పొడి ప్రదేశంలో నిల్వ చేయాలి
- **బంగాళదుంప** - మార్కెట్‌కు పంపే ముందు గడ్డలను గ్రేడింగ్ (రకాలుగా విభజించడం) చేయండి. పాడైపోయిన లేదా దెబ్బతిన్న గడ్డలను ఏరివేసి చల్లని ప్రదేశంలో భద్రపరచండి

## పండ్లు

### మామిడి

- పండు అభివృద్ధి చెందుతున్న సమయంలో, మంచి రుచి మరియు నాణ్యత కోసం, పంట కోతకు 20-30 రోజుల ముందు నీటి తడిని ఆపి వేయాలి.
- పండు ఈగలను సమర్థవంతంగా నియంత్రించడానికి ఎకరానికి 4-5 చొప్పున మిథైల్యూజినాల్ రోమోన్ ఉచ్చులను ఏర్పాటు చేయాలి.
- మొలాసిస్ లేదా బెల్లం పాకం 200 గ్రా ప్రొఫినోఫాస్ 25 మి. లీ. 2 లీటర్ల నీటిలో కలిపి ఎర మందు పళ్ళెంలో ఉంచిన యెడల ఈగలు ఆకర్షింపబడి నాశనమవుతాయి.

### నిమ్మ మరియు బత్తాయి

- కాయ రాలకుండా నివారించడానికి మరియు కాయ చక్కగా పెరగడానికి క్రమం తప్పకుండా నీటి తడులు అందించాలి.
- నిమ్మ మరియు బత్తాయి తోటలలో, పూర్తిగా పక్వానికి వచ్చిన "కత్తెరకాపు" పండ్లను కోసి మార్కెట్ చేసుకోవాలి.
- గజ్జి సోకిన కొమ్మలు మరియు ఆకులను తొలగించి నాశనం చేసి, ఆ పై కాపర్ ఆక్సిక్లోరైడ్ 50 WP @ 3 g/l నీటిలో పిచికారీ చేయాలి.
- **నేరేడు** - ఏప్రిల్ నెలలో పండ్లు ఊరే దశలో లీటరు నీటికి 10 గ్రాముల యూరియా మరియు 5 గ్రాముల సూక్ష్మపోషకాల మిశ్రమం (ఫార్ములా-4) కలిపి పిచికారీ చేయాలి. ఈ మిశ్రమం వాడటం వల్ల పండ్ల నాణ్యత మరియు పరిమాణం గణనీయంగా మెరుగుపడుతుంది.

## ఔషధ మరియు సుగంధ మొక్కలు

- **అలోవెరా** - సగటుగా హెక్టారుకు 15 టన్నుల ఆకుల దిగుబడి పొందవచ్చు.
- **అశ్వగంధ** - వెదజల్లే పద్ధతిలో విత్తనం 10–12 కిలోలు/హెక్టారు; నారుమడి తయారీ విధానంలో 5 కిలోలు / హెక్టారు విత్తనం సరిపోతుంది. 6 వారాల నర్సరీ మొక్కలను 60 X 60 సెం.మీ దూరంతో నాటుకోవాలి.
- **లెమన్‌గ్రాస్** - 60 X 30 సెం.మీ దూరంతో నాటుకుంటే సుమారు 55,600 స్లిప్స్/హెక్టారుకు మొక్కలు వస్తాయి. 60 X 45 సెం.మీ దూరంతో 37,000 స్లిప్స్/హెక్టారు కూడా నాటవచ్చు.
- **జెరానియం** - కొమ్మలను ప్రతి 4–5 నెలలకు ఒకసారి 15–20 సెం.మీ. మిగిలేలా కత్తిరించాలి. విల్ట్ లక్షణాలు కనిపిస్తే, నెలకు ఒకసారి కార్బెండజిమ్ 1 గ్రా / లీటర్ ద్రావణంతో డ్రెంచింగ్ చేయాలి.

- **పుదీనా** - మొదటి కోత తర్వాత 60—75 రోజుల మధ్య రెండవ కోత తీసుకోబడును.
- **తులసి** - నాటిన తరువా త రెండు నెలలకు ఒకసారి గోతులు వేయడం మరియు మట్టిని మొక్కల వద్దకు ఎత్తడం (ఎర్తింగ్ అప్) చేయాలి.
- **వాము** - రబీ పంట కోత తర్వాత 2-3 రోజులు ఆరబెట్టి, ఆపై నూర్పిడి మరియు శుభ్రం చేసిన విత్తనాలను గన్నీ సంచులలో భద్రపరచండి.
- **ధనియాలు** - రబీ పంట కోత తర్వాత 2-3 రోజులు ఆరబెట్టి, ఆపై నూర్పిడి మరియు శుభ్రం చేసిన విత్తనాలను గన్నీ సంచులలో భద్రపరచండి.
- **మెంతులు** - పంట పూత మరియు కాయ దశలో ఉన్నప్పుడు తేలికపాటి నీటి తడులు అందించాలి. పంట శారీరక పక్వదశకు చేరుకున్నప్పుడు కోతను ప్రారంభించాలి. కోత కోసిన తర్వాత, ఆ మొక్కలను పొలంలోనే 2 నుండి 3 రోజుల పాటు ఆరబెట్టాలి.
- **ఆయిల్ పామ్**
  - పెరిగిన ఆయిల్‌పామ్ తోటల్లో ప్రతి మొక్కకు రోజుకు 160—200 లీటర్ల నీరు ఇవ్వాలి,
  - తోటల్లో నెలకు ఒకసారి ఫర్టిగేషన్‌గా ప్రతి ఎకరానికి యూరియా 5 కిలోలు, డి.ఏ.పీ3 కిలోలు, ఎం.ఓ.పీ5 కిలోలు, మెగ్నీషియం సల్ఫేట్1.2 కిలోలు మరియు బోరాక్స్240 గ్రాములు డ్రిప్ ద్వారా ఇవ్వాలి.

**పూలు**

- **మల్లె**
  - మార్చి నుండి ఆగస్టు వరకు క్లిష్టమైన పుష్పించే కాలం. తగినంత నీరు అవసరం. నేల పరిస్థితిని బట్టి వారానికి కనీసం రెండుసార్లు పూర్తిగా నీరు పెట్టండి.
  - మొగ్గ పురుగు: థియాక్లోప్రిడ్ 240 SC @ 1 ml/లీటరు లేదా స్పినోసాడ్ 45SC 0.5ml/లీటరును పిచికారీ చేయండి.
  - బ్లాసమ్ మిడ్జ్: క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 SC @ 0.5ml/లీటరును పిచికారీ చేయండి.

- **ట్యూబెరోస్**
  - ఏప్రిల్ మూడు సంవత్సరాలు పూర్తయితే. గడ్డలను తొలగించండి. తదుపరి నాటడానికి గడ్డలను శుభ్రం చేసి తల్లి గడ్డల నుంచి పిల్ల గడ్డలను వేరు చేయండి.
  - సహజ నిద్రాణస్థితిని తొలగించడానికి 3--45 రోజులు మంచి గాలి ప్రసరణతో నీడలో చల్లని మరియు పొడి ప్రదేశంలో పరచి నిల్వ చేయండి.